
ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను
* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బన్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.
96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం, జనవరి 17, 2026 పేజీలు: 8



# గంగమ్మ ఒడిలో
# మౌనరోదన..?

-ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక పక్కదారి- దళారుల హవా
- ఒకరి పర్మిట్ మరొకరికి ఇసుక సప్లై - అధికారుల వత్తాసు..?
- పరిమితికి మించి ఇసుక తరలింపు - వాల్టా చట్టానికి తూట్లు..?

**భిక్కనూర్ జనవరి 16 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం లో భాగంగా ఇల్లు లేని ప్రతి కుటుంబం కు సొంత ఇంటి కల నెరవేరాలని ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి వారి కళను సహకారం చేసే సదుద్దేశంతో ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక చొరవతో ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు సేవలు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు. అయితే ఇటీవల ఇసుక రేటు లబ్ధిదారులకు గుదిబండలా మారడంతో లబ్ధిదారులకు ఊరటగా ప్రత్యామ్నాయంగా భారం పడకుండా

-మిగతా 2లో..





## డూ.. డూ.. బసవన్న.. రైతుల నేస్తం నీవన్నా..!

-అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు
-గంగిరెద్దులు ఊళ్లోకి అడుగు పెడితే ఊరికి సంక్రాంతి కళ సంపూర్ణంగా వచ్చినట్లే
-ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

2 లో



## స్వచ్ఛ పరిశుభ్రత ఎక్కడ సార్లు..?



2 లో

- పాల్టీ నిర్వాహకుల నిర్వాహకం
-కార్యాలయాల పక్కనే డంపింగ్ యార్డుల తలపిస్తున్న వైనం
-పట్టించుకోని అధికారులు

# గంగమ్మ ఒడిలో మౌనరోదన..?

గ్రామ శివారులోని వాగుల ద్వారా కాల్వల ద్వారా చేరువు కుంటాల నుండి ఇసుకను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు సప్లై చేసుకోవచ్చని ప్రతి ఇంటికి 10 ట్రిప్పుల ట్రాక్టర్ ఇసుకను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎందుకుగాను సంబంధిత గ్రామ సెక్రెటరీ అనుమతితో తాసిల్దార్ కార్యాలయంలో ఏ రోజుకి ఆరోజు పరిమితి తీసుకోవాల్సిన విషయం, అయితే ఈ విషయంలో కాస్త కాలయాపన జరుగుతుంది. అధికారులు కార్యాలయానికి రావడానికి 10 నుండి 10:30 గంటల టైం పడుతుంది. వచ్చాక వాళ్ళ పని వాళ్ళు చేసుకోవడం, తదుపరి ఆఫీస్ కార్యకలాపాలు చూసుకొని తీరా లబ్ధిదారులకు సుమారు మధ్యాహ్నం పర్మిట్లు ఇస్తున్నారు. అదేరోజు ఆ పర్మిట్ కాల పరిమితి సాయంత్రం సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అలాంటిది లబ్ధిదారునికి సమయం సరిపోక నానా అవస్థలు పడడం జరుగుతుంది. ఇట్టి విషయంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక పర్మిట్ కౌంటర్ కొద్ది రోజులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**దళారుల చేతివాటం..?**

ఇదే అదునుగా అనుమతి పొందిన గృహ నిర్మాణాల లబ్ధిదారుల ఇళ్లకు ఇసుక పర్మిట్ కావాలంటూ కార్యాలయంలో చుట్టూ తిరుగుతున్న దళారులు, వారికి వత్తాసు పలుకుతున్న అధికారులు? వీళ్లు వెళ్ళగానే వారి పని అయిపోయినట్లే పర్మిట్ పది నిమిషాల్లో వారి చేతిలో..? ఇందులో విశేషమేమిటంటే లబ్ధిదారునికి తెలవకుండా వారి పేరు మీద పరిమితి తీసుకోవడం అదే రోజు ఇసుకను అక్రమంగా తరలించడం, జరుగుతున్న తతంగం ఈ సమస్యపై అధికారుల పర్యవేక్షణ శూన్యం? ముఖ్యంగా దళారులు లేరుగా కార్యాలయం చుట్టూ తిరగడం పర్మిట్ లు తీసుకోవడం పై చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా లబ్ధిదారులు నేరుగా కార్యాలయానికి వచ్చే విధంగా ఆంక్షలు విధించాలి. ఇలా చేయడం వలన నేరుగా లబ్ధిదారునికి అవసరమైన మేరకు ఇసుక తక్కువ రేటుకు సప్లై జరుగుతుంది. ఈ విషయంపై అధికారులు పూర్తిగా విశ్లేషించి,పరిశీలించి, లబ్ధిదారులకు కాకుండా, మధ్యవర్తలకు పర్మిట్లు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని మేధావి వర్గం భావిస్తోంది.

# డూ.. డూ.. బసవన్న.. రైతుల నేస్తం నీవన్నా..!

నాగిరెడ్డిపేట్,జనవరి16(ప్రజాజ్యోతి)

గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దులాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి. గంగిరెద్దుల సందడి.. డూ..డూ బసవన్నల విన్యాసాలతో గ్రామాలు సందడిగా మారుతున్నాయి. నేడు సరదా సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్లు కనుమరుగవుతున్నారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం.. ప్రస్తుతం అరుదుగా దర్శనమిస్తున్నోంది.

సంక్రాంతి పండుగ రోజు ఇంటిటికి తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తారు.తమ ఇంటికి వచ్చిన గంగిరెద్దులను నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటివాళు ్ళ హారతి పట్టి భావిస్తారు.డూ.. డూ డూ బసవన్నా ఇటురారా బసవన్నా/ఉరుకుతూ రారన్న రారన్న బసవన్నా/అమ్మవారికి దండం బెట్టు అయ్యగారికి దండం బెట్టు/రారా బసవన్నా... రారా బసవన్నా....'గంగిరెద్దులు ఊళ్లోకి అడుగు పెడితే ఊరికి సంక్రాంతి కళ సంపూర్ణంగా వచ్చినట్లే. విశేషం ఏమిటంటే... గంగిరెద్దుల ముందు పెద్దలు చిన్న పిల్లలై పోతారు. 'దీవించు బసవన్నా' అంటూ పిల్లలు పెద్దలై భక్తిపారవశ్యంతో మొక్కుతారు. కాలం ముందుకు వెళుతున్న కొద్దీ ఎన్నో కళలు వెనక్కి పోతూ చరిత్రలో కలిసిపోయాయి. అయితే గంగిరెద్దుల ఆట అలా కాదు. కాలంతో పాటు నిలుస్తోంది. 'ఇది మన కాలం ఆట' అనిపిస్తోంది...

రైతన్నలకు ప్రీతిపాత్రమైన సంక్రాంతి పండుగ రోజున తమ బిడ్డలకు ఎలాంటి లోటు లేకుండా... పాడిని అందించే "గోమాత"ను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. వ్యవసాయ పనులలో రైతన్నకు చేదోడు వాదోడుగా ఉంటూ చివరకు ధాన్యపు రాశులను ఇంటికి చేర్చేంత వరకు తోడ్పడే బసవన్నకు పూజలు జరిపి పసుపుల పండుగ చేస్తారు.

బోగీకి మరునాడు వచ్చే సంక్రాంతికి పండుగ రోజున రైతులు ఉదయాన్నే లేచి పశువుల కొట్టాలను శుభ్రం చేసి పశువులను చక్కగా అలంకరించి పొంగళ్ళు వండుతారు. పొంగలిని దేవతలకు నైవేద్యంగా పెట్టిన తర్వాత... తమ పొంట పొలాలకు వెళ్లి ఆ పొంగలి మెతుకులను చల్లుతారు. దీనినే పొలి చల్లటం అని కూడా అంటారు.ఇలా చేయడం వల్ల పంటలు బాగా పండి చేతికొస్తాయన్నది రైతన్నల విశ్వాసం. ఈ పొలి పొంగలిని పొలంలో చల్లేటప్పుడు పసుపు, కుంకుమలతో కలిపి చల్లుతారు.ఈ రోజున పెద్దలు, పిల్లలు పోటీ పడుతూ... వారి వారికి అనుకూలమైన సైజులలో గాలిపటాలను కట్టి... ఆకాశంలో ఎగురవేస్తారు. మరికొందరు.. పార్వతీపరమేశ్వరుల బొమ్మలను చిత్రీకరించి గాలిపటంగా ఆకాశంలోకి ఎగురవేస్తారు. ఇరుగు-పొరుగు గ్రామ వాసులంతా ఒక్కచోట చేరి మేళతాళాలతో అత్యంత వైభవంగా "ప్రభలతీర్థం" (గాలిపటాలను ఎగురవేయడం) నిర్వహిస్తారు. గ్రామసీమలో రైతన్నలంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగల్లో సంక్రాంతి పండుగ కూడా ఒకటి.

కొన్ని ప్రాంతాలలో కోడి పందేలు వనభోజనాలను కూడా సంక్రాంతి రోజే నిర్వహిస్తుంటారు. అంతే కాదు సంక్రాంతి తర్వాత వచ్చే కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ రోజున మాంసాహారం తినడం ఆంధ్రరాష్ట్రాన ఆనవాయితీగా వస్తోంది. మాంసాహారులు కాని వారు, కనుమ పండుగ రోజున గారెలను (మినుములో మాంసకృతులు హెచ్చుగా ఉంటాయి) కనుక దానిని శాకాహార మాంసంగా పరిగణించి కాబోలు సంతృప్తి పడతారు. అలాగే కనుమ రోజున ప్రయాణాలు చెయ్యకపోవడం కూడా అనాదిగా వస్తున్న సాంప్రదాయం.... తెలంగాణలో సైతం ఈ యొక్క పండగ విశిష్టత ఘనంగా ఉన్నప్పటికీ పెద్దలు పూర్వకాలం నుండి కీడు గా భావిస్తూ కొత్త బట్టలకు, రకరకాల ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా కొనుక్కోవడంలో జంకు తుంటారు. అదే ఆంధ్ర ప్రాంత ప్రజలు ఈ యొక్క పండగను అతి ప్రీతిగా పిండి వంటలతో అంగరంగ వైభవంగా ముచ్చటగా వారం రోజులుగా పండగను జరుపుకుంటూ వారి వారి కుటుంబ బంధువుల సమేతంగా ఆనందోత్సాహాలతో, కొత్తగా పెళ్లయిన కూతురు అల్లుళ్లకు నానారకాల స్వీట్లతో పిండివంటలతో కొత్త బట్టలతో పండగను ఆనందంగా జరుపుకుంటారు. మరికొందరు గ్రామాలలో కోడిపందాలు, పేకాట లాంటి పాటలు సరదాగా పోటాపోటీగా బెట్టింగుల తో ఆడుతూ పాడుతూ సంక్రాంతి పండగను ఎంజాయ్ చేస్తుంటారు.

# ముంబై బీఎంసీ ఎన్నికల్లో బీజేపీ మహాయుతి ఘన విజయం

## బోధన్‌లో బీజేపీ శ్రేణుల విజయ సంబరాలు

**బోధన్ జనవరి 16 (ప్రజాజ్యోతి)**

మహారాష్ట్రలో ఇటీవల జరిగిన మహానగర పాలిక ఎన్నికల్లో బీజేపీ మహాయుతి కూటమి ఘన విజయం సాధించిందని బోధన్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులేటి గోపి కిషన్ అన్నారు. ముంబై బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) పరిధిలోని మొత్తం 227 స్థానాల్లో 127కి పైగా స్థానాల్లో విజయం సాధించడం ద్వారా బీజేపీ తన సత్తా చాటిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29 మహానగర పాలికల్లో 26 మహానగర పాలికల్లో బీజేపీ విజయదుందుభి మోగించిందని పేర్కొన్నారు. అలాగే ముంబై మేయర్ పీఠాన్ని తొలిసారిగా బీజేపీ దక్కించుకోబోతున్న సందర్భంగా బోధన్ పట్టణంలో ఘనంగా విజయోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరిపారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, గుంత గంగాధర్, ప్రధాన కార్యదర్శి రాజులదేవి పవన్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు ఏనుగంటి గౌతమ్ గౌడ్, పప్పుల వేణు, కందికట్ల వాసు, గంగుల శ్రీకాంత్, అనిల్, భూమయ్య, కస్ప లింగం, ఫణి, సాగర్ గౌడ్, రాజు, శీను, బిల్లా విజయ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ పరిశుభ్రత ఎక్కడ సార్లు..?



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 15**

ఇందల్వాయి మండల కేంద్రంలోని మండల పరిధిలోగల కో-ఆపరేటివ్ బ్యాంక్,తహసిల్దార్ కార్యాలయం పక్కనే బైపాస్ రోడ్డుకు పౌల్ట్రీ వ్యర్థ పదార్థాలు,కుళ్ళిన మాంసాలు, చెత్తాలను తీసుకువచ్చి వదిలేయడంతో డంపింగ్ యార్డుల తలపిస్తోంది.దీంతో ప్రయాణిక ప్రజలకు దుర్వాసన రావడంతో ప్రయాణం చేయాలంటే గగన తరంగా మారింది.గత మూడు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు లేక,అధికార యంత్రాంగం పట్టించుకోక ఈ దుస్థితి నెలకొందని ప్రాయనిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ రోటే డంపింగ్ యార్డుకు అడ్డగా మారిందని ప్రయాణిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం పట్టించుకోని అట్టి స్థలం నుండి వ్యర్థ పదార్థాలను తొలగించి ప్రయాణిక ప్రజలను రోగాల బారిన పడకుండా రక్షించాలని ప్రయాణిక ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత విద్యుత్ కర పత్రాల పంపిణీ

**మెండోరా:జనవరి/16(ప్రజా జ్యోతి)**



మెండోరా మండలంలో విద్యుత్ వినియోగదారులు ఉచిత విద్యుత్తు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అడిషనల్ ఇంజనీర్ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మెండోరా మండలం దూదిగాం గ్రామంలో ఉచిత విద్యుత్ వినియోగదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. వ్యవసాయ రైతులకు సైతం ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరిం చారు. మెండోరా మండలంలో గృహజ్యోతి పథకంలో 5250 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగంలో 4300 మంది రైతులకు లబ్ధిచేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ప్రసాద్, లైన్మెన్ ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఈ ఏడాది సంక్రాంతి ప్రజల మనసుల్లో మూడు భావాలు

### చాలా హ్యాపీ -- బాగుంది -- అంతగా లేదు

**నిజాంబాద్ రూరల్: జనవరి, 16 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ ఈ ఏడాది ప్రజల మనసుల్లో మిశ్రమ భావాలను నింపింది. కొందరికి ఇది సంపూర్ణ ఆనందాన్ని ఇచ్చిన పండుగగా అనిపిస్తే, మరికొందరికి సాధారణంగా గడిచిపోయిన వేడుకగా, ఇంకొందరికి మాత్రం ఆశించిన స్థాయిలో ఉత్సాహం లేని పండుగగా మిగిలింది."చాలా హ్యాపీ" అని చెప్పిన వారు కుటుంబ సభ్యులంతా ఒకేచోట కలుసుకోవడం, పల్లెల్లో తిరిగి పండుగ సందడి కనిపించడం, పిల్లల నవ్వులు, గాలిపటాల ఎగరడం, భోగి మంటల చుట్టూ సంభాషణలే ఈ ఆనందానికి కారణమని చెబుతున్నారు. ఉద్యోగాలు, చదువుల నిమిత్తం దూరమైన బంధాలు మళ్లీ దగ్గరవడం ఈ సంక్రాంతికి ప్రత్యేకతగా మారిందని వారు అభిప్రాయపడుతున్నారు."బాగుంది" అని చెప్పేవారు పండుగ సంప్రదాయాలు కొనసాగినా, గతంలోలాగే ఘనంగా కాక కొద్దిగా పరిమితంగా జరుపుకున్నామని అంటున్నారు. ధరలు పెరగడం, ఖర్చుల భారం కారణంగా పండుగను మితంగా జరుపుకోవాల్సి వచ్చిందని పలువురు పేర్కొన్నారు. అయినా సంప్రదాయ వంటకాలు, ముగ్గులు, దేవాలయ దర్శనాలతో సంక్రాంతి వాతావరణం కనిపించిందని తెలిపారు. ఇక "అంతగా లేదు" అన్న భావన వ్యక్తం చేసిన వారు మాత్రం ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి సమస్యలు, అప్పుల భారంతో పండుగ ఉత్సాహం తగ్గిందని వాపోతున్నారు. కొందరు కుటుంబాల్లో అనారోగ్య సమస్యలు, మరికొందరిలో ఉపాధి లేమి సంక్రాంతి ఆనందాన్ని మసకబార్చాయని చెబుతున్నారు.మొత్తంగా చూస్తే ఈ ఏడాది సంక్రాంతి ప్రతి ఇంట్లో ఒకేలా కాకుండా, పరిస్థితులకు అనుగుణంగా అనుభూతులను పంచింది. ఆనందం, సంతృప్తి, నిరాశ---మూడు భావాల సమ్మేళనంగా ఈ సంక్రాంతి ప్రజల మనసుల్లో నిలిచిపోయింది. అయినా సంప్రదాయాన్ని, కుటుంబ బంధాలను గుర్తు చేసిన పండుగగా మాత్రం ఈ ఏడాది సంక్రాంతి ప్రత్యేకతను సంతరించుకుంది

# నేటి నుంచి గ్రామీణ స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

## - ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా



**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)**

తొలిసారిగా అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో పోటీలు తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్--2025కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ పోటీలు జనవరి 17 నుంచి ప్రారంభమవుతున్నాయి.ఈసారి సీఎం కప్ పోటీలు గ్రామీణ,మండల,మున్సిపాలిటీ,అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మొత్తం ఐదు అంచెలుగా నిర్వహించనున్నారు. మొట్టమొదటి సారిగా అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించడం విశేషం.
పోటీల షెడ్యూల్ ప్రకారంగ్రామపంచాయతీ స్థాయి జనవరి 17 నుంచి 22 వరకు మండల, మున్సిపాలిటీ స్థాయి జనవరి 28 నుంచి 31 వరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఫిబ్రవరి 3 నుంచి 5 వరకుజిల్లా స్థాయి ఫిబ్రవరి 9 నుంచి 12 వరకురాష్ట్ర స్థాయి ఫిబ్రవరి 20 నుంచి 23 వరకుగ్రామ స్థాయిలో విజేతలను మండల స్థాయికి, అక్కడి నుంచి అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా, చివరకు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు.

గత ఏడాది ఘన విజయం

2024లో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో దాదాపు మూడు లక్షల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈసారి అసెంబ్లీ స్థాయి చేర్చడంతో పాల్గొనే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే రెండు లక్షల మంది క్రీడాకారులు ఆన్‌లైన్ లో నమోదు చేసుకున్నారు.

క్రీడాజ్యోతి ర్యాలీలతో అవగాహన

యువతలో క్రీడల పై అవగాహన పెంచేందుకు రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో క్రీడాజ్యోతి ర్యాలీలు నిర్వహించారు. యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పల్లె ప్రతిభను గుర్తించడమే లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే సీఎం కప్ లక్ష్యమని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణకు గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమనిగత ఏడాది సీఎం కప్ ఘన విజయాన్ని సాధించిందని, అదే స్ఫూర్తితో రెండో విడత నిర్వహిస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. గ్రామీణ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.
క్రీడా సంఘాలు, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, ఆయా పాఠశాలల విద్యార్థులు, యువకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బంది, తో పాటు క్రీడాభిమానుల సమన్వయంతో పోటీలు విజయవంతం చేయాలని ప్రభుత్వ ఉద్దేశం.రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి తెలిపారు.
ఆధునిక సాంకేతిక సహకారంసీఎం కప్--2025కు ఏఐ కాల్ సెంటర్, వాట్సాప్ బాట్, వెబ్‌సైట్, ఏఐ చాట్‌బాట్ ద్వారా సమగ్ర సమాచారం అందించనున్నట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా.సోనీ బాలాదేవి తెలిపారు.పాల్గొనే ప్రతి క్రీడాకారి వివరాలను కంప్యూటరీకరించి భద్రపరిచే ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణం నుండి ర్యాలీగా గ్రామంలో ప్రధాన వీధుల గుండా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా పత్రిక ద్వారా తెలిపారు.

# దేవేంద్రుని గుట్టకు మాఘమాస శోభ

- మాఘ అమావాస్యకు జాతర, ప్రత్యేక పూజలు
- కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం
- దేవేంద్రునికి ఎక్కడా లేని ఆలయం పెద్ద మల్లారెడ్డిలో



**బిక్కనూరు, జనవరి 16( ప్రజా జ్యోతి)**

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవేంద్రుని గుట్ట అతి పురాతనమైన కట్టడం తోపాటు, కోరిన కోరికలు తీర్చడంతో ప్రతిఏటా మాఘ అమావాస్య ను పురస్కరించుకొని జాతరతో పాటు, ప్రత్యేక పూజలను జరపడం ఆనవాయితీ. ఈ జాతరకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తండోపతండాలుగా వచ్చి మోక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం రోజు సర్పంచ్ కోడూరి సాయి గౌడ్ ఆధ్వర్యంలో ట్రాక్టర్లు పెట్టించి గుట్ట చుట్టూ చదును చేర్చడంతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 16**

బీబీపేట మండలంతో పాటు వివిధ గ్రామాలు గురువారం రోజున సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉదయం నుండే యువతులు, మహిళలు తమ తమ ఇంటి ముంగిట పోటీ పడి ముగ్గులు దిద్దారు. వివిధ రకాల ముగ్గులు వేసి వాటిలో ఆకర్షణీయమైన రంగులు నింపడంతో వీధులన్నీ కొత్త శోభను సంతరించుకున్నాయి. అనంతరం సాంప్రదాయబద్ధంగా గొబ్బెమ్మలను పెట్టి పూలతో ముగ్గులను అలంకరించేయడంతో గ్రామాలన్నీ పండుగ కళతో కళకళలాడాయి. ప్రతి ఇంటి గుమ్మం ముందు సంప్రదాయ పద్ధతిలో మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి పండుగ శోభను మరింత పెంచారు. చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో పండగ వాతావరణాన్నీ ఆనందంతో గడిపారు. యువకులు గాలిపటాలను ఎగురవేస్తూ పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. దీంతో మండలంలోని గ్రామాలన్నీ ఆనందోత్సాహాలతో నిండిపోయి, సంక్రాంతి పండుగ ఆహ్లాదకర వాతావరణంలో గంగిరెద్దుల ఆటలతో హరిదాసుల పాటలతో సంతోషంగా గడిపారు.



# ఘనంగా సన్మానం



**సదాశివనగర్ జనవరి 16 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామానికి చెందిన సోమిరి శేఖర్‌కు సీఆర్‌పీఎఫ్‌లో ఉద్యోగం రావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఆరె క్షత్రియ యువకులు రాజశేఖర్‌కు శాలువ కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కఠినమైన శిక్షణతో జాతీయ స్థాయిలో సేవ చేసే సీఆర్‌పీఎఫ్‌లో ఉద్యోగం సాధించడం గర్వకారణమని అన్నారు. శేఖర్ సాధించిన ఈ విజయం గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన దేశ సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆరేపల్లిలో ఘనంగా కనుమ వనభోజనాల వేడుకలు



**రాజంపేట, జనవరి 15 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో శుక్రవారం కనుమ పండుగను గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. పంట పొలాల్లో కుటుంబ సమేతంగా వనభోజనాలు ఏర్పాటు చేసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ప్రకృతి ఒడిలో భోజనాలు, సంప్రదాయ ఆటలు, పాటలతో నిర్వహించిన కనుమ సంబరాలు గ్రామంలో సౌహార్దం, కుటుంబ ఐక్యతను చాటాయి. ఈ కార్యక్రమంలో జంగం వంశీ, జంగం లక్ష్మణ్, దిలీప్ తదితరులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## రాజంపేటలో సంక్రాంతి వాలీబాల్ పోటీలు ఘనంగా ముగింపు

**రాజంపేట, జనవరి 15 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో గురువారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొని క్రీడాభిమానులకు ఉత్కంఠభరితమైన పోటీలను అందించాయి. ఫైనల్ మ్యాచ్‌లో హిందూదాల్, ఆజాద్ హింద్ జట్లు తలపడగా హిందూదాల్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. యువత క్రీడలవైపు మళ్లేలా ఇలాంటి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు. గ్రామ యువతను ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ముందుకు నడిపించే వేదికగా ఈ క్రీడా పోటీలు నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.





# నాందేడ్ గురు మహోత్సవానికి తరలిరావాలి

## లబనా జాతి ఐక్యత చాటాలి : రామేశ్వర్ నాయక్







**గాంధారి, జనవరి 15 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మల్ తాండలో లక్ష్మమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన హింద్ ది చాదర్ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చైర్మన్ రామేశ్వర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబనా సమాజ్ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామేశ్వర్ నాయక్ మాట్లాడుతూ

భారత దేశంలో హిందుత్వ పరిరక్షణ కోసం లబనా, బంజారా సమాజాలు మొఘల్ సామ్రాజ్యం కాలం నుంచి బ్రిటిష్ పాలన వరకు అనేక పోరాటాలు చేశాయని తెలిపారు. మఖన్‌షా లబనా, లక్కహిషా బంజారా వంటి మహానుభావులు దేశానికి ముడి సరుకులు సరఫరా చేస్తూ గొప్ప వ్యాపారవేత్తలుగా చరిత్రలో నిలిచారని చెప్పారు. 9వ గురు తేఘ్‌బహాదూర్, 10వ గురు గురు గోవింద్ సింగ్ మహారాజ్ దేశ ధర్మ రక్షణ కోసం తమ కుటుంబంతో సహా ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. గురు గోవింద్ సింగ్ మహారాజ్ తన తల్లిదండ్రులు, కుమారులను కోల్పోయినా ధర్మ మార్గాన్ని విడిచిపెట్టలేదన్నారు. ఇదే సందర్భంగా రాబోయే రోజుల్లో జరగనున్న గురు గోవింద్ సింగ్ 350వ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వేల సంఖ్యలో లబనా సమాజ ప్రజలు తమ సంప్రదాయ వేషధారణతో, సంస్కృతి కార్యక్రమాలు, ఖేల్ కుద్, చుండలా వేషధారణ, మారో నంగరా, జాగో లబనా, నంగారా డోల్ కార్యక్రమాలతో పాల్గొనాలని కోరారు. మఖన్‌షా బాబా, కాలుబాబా మహిమను వివరించారు. సంత్ కాలుబాబా చేతిలోని నాగినిని గురు గోవింద్ సింగ్ మహారాజ్‌కు సమర్పించగా, ఆయన గోదావరిలో ప్రవేశపెట్టినట్లు, అప్పటినుంచి ఆ ప్రదేశం నాగినా ఘాట్గా ప్రసిద్ధి చెందినట్లు తెలిపారు. గురు సాహెబ్ ప్రసాదం, కడాయి ప్రసాద్, దస్మి పిత్ర మాసం వంటి సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు. జనవరి 24, 25 తేదీల్లో 2026లో నాందేడ్‌లో నిర్వహించనున్న గురు గోవింద్ సింగ్ 350వ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్రం నుంచి భారీ సంఖ్యలో లబనా సమాజ ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ లబనా సమాజం తమ సంప్రదాయ దుస్తులతో నాందేడ్‌కు వెళ్లి జాతి ఐక్యతను చాటుతామని పేర్కొన్నారు. ఈ సభలో సంత్ భగచంద్ మహారాజ్, రాంసింగ్ మహారాజ్, దరియావ్ మహారాజ్, సూరజ్ మహారాజ్, మోతిలాల్ మహారాజ్, బద్య నాయక్, లోక్యా నాయక్, జిల్లా లబనా సమాజ్ అధ్యక్షుడు బంతిలాల్, అమర్ సింగ్ నాయక్, పెంటయ్య నాయక్, చందా నాయక్, ప్రేమ్ నాయక్, దశరథ్ (మాజీ ఎంపీపీ), రత్తిరామ్, జగదీష్ నాయక్, మురారీ నాయక్, ఇందల్ సింగ్ మాలి, సోమః, వెంకట్రాం (మాజీ సర్పంచ్), ఉత్తమ్, గర్దాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చద్మల్ తాండ సర్పంచ్ దేవి సింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టగా, సుమారు 10 వేల మంది భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం రామేశ్వర్ నాయక్ తిప్పరం తాండ నిర్మాణంలో ఉన్న కోదండ రామాలయం సందర్శించరు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామారెడ్డి లో గ్రామ సింహాల స్వైర విహారం

**- 13 మంది కి గాయాలు**

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకాలు**







**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)**

సంక్రాంతి సంబరాలు ప్రభుత్వం కేటాయించిన వేళ సెలవులు సంతోషంగా ఆనందంగా గడపాల్సిన పిల్లలు, పెద్దలు పండగ వాతావరణం ఆనందించే వేళ రామారెడ్డి గ్రామంలో కుక్కల బెడద రోజురోజుకు ప్రజలను ఇబ్బందులను గురిచేస్తున్నాయి. వాహనదారులను రాత్రివేళ వెంబడించడం, వాహనాలు అదుపుతప్పి కింద పడటం, శతకాత్రులుగా మారడం అదేవిధంగా గురువారం రాత్రి 3 వ్యక్తులను ఓ పిచ్చికుక్క గాయపరచడం జరిగింది అదేవిధంగా గురువారం ఉదయం 13 మందికి అదే కుక్క మరోసారి విజృంభించి ప్రజలపై దాడి చేసి గాయపరచడం జరిగింది. ఇదే కుక్క గ్రామంలో తిరుగుతూ ఉందని స్థానికులు తెలుపుతున్నారు. బాధితులు హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకాలు తీసుకోవడం జరిగింది. ఈ యొక్క పండగ పూట ఈ కుక్కల బెడదను నివారించే మార్గాన్ని గ్రామ పాలకవర్గం తక్షణమే స్పందించి కుక్కల బెడదను నివారించాలని గ్రామ ప్రజలు భయాందోళనతో ఈ యొక్క గ్రామ సింహాలపై ఖచ్చితమైన నివారణ చర్యలు తీసుకోవాలని కోరుకున్నా గ్రామ ప్రజలు.

**వీధి కుక్కల దాడి జర జాగ్రత్త - సర్పంచ్ బండి ప్రవీణ్**

రామారెడ్డి గ్రామంలో వీది కుక్కల దాడిలో గాయపడ్డ ప్రజలను తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు చేరుకొని వీధి కుక్కల బాధితులను పరామర్శించడం జరిగింది. బాధితులకు ఆరోగ్య సిబ్బందితో వాక్సినేషన్ చేయిండడం జరిగింది. గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ మాట్లాడుతూ దయచేసి గ్రామ ప్రజలు అప్రమత్తంగా వుండండి. ఏదైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. అని గ్రామ ప్రజలకు తెలిపారు. త్వరలోనే వీధి కుక్కలపై తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సంక్రాంతి సందర్భంగా గుండారం గ్రామంలో క్రీడా సంబరాలు



**రాజంపేట, జనవరి 15 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలంలోని గుండారం గ్రామంలో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సర్పంచ్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కీసరి శంకరవ్వ నర్సింలు మాట్లాడుతూ యువతకు ఎల్లప్పుడూ తమ పూర్తి సహకారం ఉంటుందని, గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి క్రీడల వరకు యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా యువత క్రమశిక్షణ, ఆరోగ్యం, ఐక్యత పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి శంకరవ్వ నర్సింలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలతో కళకళలాడిన గ్రామాలు



**రాజంపేట జనవరి 15 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలంలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలన్నీ పండుగ కళతో కళకళలాడాయి. ప్రతి ఇంటి గుమ్మం ముందు సంప్రదాయ పద్ధతిలో మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి పండుగ శోభను మరింత పెంచారు. చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు ఉత్సాహంగా పాల్గొని గగన దీపిక, గొబ్బెమ్మలతో ఇళ్ల ముందుభాగాలను అందంగా అలంకరించారు. యువకులు గాలిపటాలను ఎగురవేస్తూ పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. దీంతో మండలంలోని గ్రామాలన్నీ ఆనందోత్సాహాలతో నిండిపోయి, సంక్రాంతి పండుగ ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా కొనసాగింది.

## సంక్రాంతి సంబరాల్లో క్రీడా పోటీలు ఘనంగా

**రాజంపేట జనవరి 15 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలంలోని పెద్దాయిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్లను ఏర్పాటు చేయగా గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ మిషెట్టి నరేష్, వార్డు సభ్యులు నాగేష్, ప్రభు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా ఉత్సవానికి మరింత శోభను చేకూర్చారు.



# పాత బస్టాండ్ కామారెడ్డిలో (ఆరైవ్ -ఆలైవ్) కార్యక్రమం

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 16.(ప్రజాజ్యోతి)**
పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు నాలుగు చక్రాల వాహనంలో ప్రయాణించేటప్పుడు ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించడం మద్యం సేవించి వాహనం నడపవద్దంటూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సురక్షత ప్రయాణం చేసి గమ్యం చేరాలని ఒక్కసారి ఆక్సిడెంట్ జరిగితే మన కుటుంబం పెద్దదిక్కును కోల్పోతుంది అనిపోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి. ప్రభాకర్.మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.



# వానర మూకతో...బెంబేలు..?

- గ్రామాల్లో వేల సంఖ్యలో కోతులు
- ఇళ్లపై పెంకులను తొలగిస్తున్న వైనం
- పంట పొలాల సైతం నష్టం
- ప్రదనరహరిపై వాహనదారుల పై దాడులు
- కోతుల దాడులతో వందల సంఖ్యలో ప్రమాదం
- నూతన ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి





**రామారెడ్డి జనవరి 16 (ప్రజా జ్యోతి)**
గ్రామాల్లో కోతుల సంచారం రోజురోజుకు పెరుగుతోంది. ఇళ్లపై ఉన్న పెంకులను,రేకులను నిత్యం విరగకొడుతూ ప్రజలకు నానా హంగామా చేస్తున్నాయి.అడవులలో కోతులకు సరైన ఆహారం,నీరు లభించకపోవడంతో అవి రోడ్డుమీద,గ్రామాల్లో గుంపులు,గుంపులుగా సంచరిస్తున్నాయి.ఏళ్ల కాలం నుంచి గ్రామాల్లో సమస్యలు ఉన్నా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఉన్న కోతులను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మండలంలోని ఆయా గ్రామాలలో కోతుల బీభత్సం రోజురోజుకు తలనొప్పిగా మారుతున్న వైనం.గ్రామాల్లో కోతులు వేల సంఖ్యలో సంచరిస్తున్నాయి.ప్రతి నిత్యం ఇళ్ల మధ్యలోనే కోతులుంటున్నాయి.గ్రామ శివారులో అటవీ సరైన ఆహారం,నీరు లేక పోవడంతో కోతులు గ్రామాల బాట పట్టాయి .చాలా ఎళ్ల కాలం నుంచి గ్రామాల్లో కోతుల సమస్య తీవ్రంగా ఉంది.ఇంటి ముందు తినే వస్తువులను ఎండపెట్టిన వస్తువులను కోతులు వాటిని తినేస్తున్నాయి.ఇళ్లలోకి సైతం చొరబడి ఇంట్లోని వస్తువులను తింటున్నాయి.కోతులను వేళ్ళ గొట్టాలని ప్రయత్నించిన వ్యక్తులపై దాడులు చేసి గాయపరుస్తున్నా సందర్భాలు చాలా ఉన్నాయి.కిరణం షాపులై కూడా కోతులు దాడులు చేసి వస్తువులను తింటున్నాయి.గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న కూరగాయల పంటలపై కోతులు ప్రాతినిధ్యం ఎగబడి వాటిని తింటున్నాయి.దింతో రైతులు తీవ్ర నష్టపోతున్నారు.గ్రామాల్లో,ప్రదనరహరిలపై వందల సంఖ్యలో గుంపులు, గుంపులుగా కోతులు సంచరిస్తున్నాయి.అటవీప్రాంతంలో రోడ్డుపక్కనే కోతులు నిలబడి ఉండి ఎవరు ఆహారం వేస్తారో అని ఎదురుచూస్తున్నాయి.రహదారి పక్కన నిలబడి ఉండడంతో వాహనాల కింద పడి కోతులు మృత్యువాత పడుతున్నా సందర్భాలు కూడా ఉన్నాయి.ఇప్పటికైనా గ్రామాల్లో సంచరిస్తున్నా వానరులను అటవీప్రాంతంలోకి తరలించే విధంగా అటవీశాఖ అధికారులు,పంచాయతీ అధికారులు, నూతన గ్రామ సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొవాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చైనా మాంజ తగిలి వ్యక్తికి స్వల్ప గాయాలు




**నాగిరెడ్డిపేట్,జనవరి16(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో చైనా మాంజ తగిలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాల పాలయయ్యాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన జగ్గని గోపాల్ గోపాల్ లోని తన బంధువుల ఇంటికి వచ్చి తన బైకుపై గోపాల్ పెట్ నుండి ఎల్లారెడ్డి వెళుతుండగా ఆయన మెడకు మాంజా చుట్టుకోవడంతో స్వల్ప గాయాలపాలైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే ఆయనను మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.నిషేధిత చైనా మాంజా వినియోగం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతున్నప్పటికీ ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనా మాంజా విక్రయాలు,వినియోగంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## గజ్యానాయక్ తండా అక్కాపూర్ రోడ్డులో కొత్త సెంటర్ లైట్స్ పనుల పరిశీలన



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 16. (ప్రజాజ్యోతి)**
మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండాలో అక్కాపూర్ రోడ్డుపై ఏర్పాటు చేస్తున్న కొత్త సెంటర్ లైట్స్ పనులను గ్రామ సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, వార్డ్ సభ్యులు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా వీధి దీపాల ఏర్పాటు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. రాత్రి వేళల్లో ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నాయని అన్నారు.పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**నాగిరెడ్డిపేట్,జనవరి16(ప్రజాజ్యోతి):** వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ అన్నారు.అరైవ్ --అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలోని గ్రామీణ వికాస్ బ్యాంకులోఉద్యోగులు మరియు ఖాతాదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది బ్యాంక్ ఉద్యోగులు మరియు ఖాతాదారులతో కలిసి ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తామని,రోడ్డుపై అధిక వేగంతో వాహనం నడపమని, మద్యం సేవించి వాహనం నడపమని, అలాగే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై భార్గవ్ గౌడ్,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఒకే కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములకు ప్రభుత్వ ఉద్యోగాలు

**గాంధారి, జనవరి 16 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని నౌసిరం తాండకు చెందిన బామన్ సర్దార్, సోదరాబాయి దంపతుల కుటుంబం ప్రభుత్వ ఉద్యోగాలతో మరో అరుదైన ఘనత సాధించింది. ఈ దంపతుల చిన్న కుమారుడు బామన్ శ్రీకాంత్ ఇటీవల వెలువడిన ఎస్ఎస్సీ--జీడి ఫలితాల్లో సిఅబశ్రీశ్రీఐఅబశ్రీశ్రీఎస్ఎఫ్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.ఇప్పటికే వారి పెద్ద కుమారుడు బామన్ సరిచంద్ పోలీస్ కానిస్టేబుల్గా సేవలు అందిస్తుండగా, మరో కుమారుడు బామన్ భవిచాంద్ ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నారు. తండాలో నివసించే నిరుపేద కుటుంబానికి చెందినప్పటికీ, ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా తల్లిదండ్రులు తమ కుమారులకు ఉన్నత విద్యను అందించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా ప్రోత్సహించడం ప్రశంసనీయం అని గ్రామస్తులు పేర్కొన్నారు.ఒకే కుటుంబంలో ముగ్గురు కుమారులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో తల్లిదండ్రులు అపార ఆనందం వ్యక్తం చేయగా, గ్రామస్తులు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# గౌరారం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్విజ్ పోటీలు





**గాంధారి, జనవరి 16 (ప్రజాజ్యోతి)**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామానికి చెందిన సంజన టీమ్ మొదటి స్థానం సాధించగా, విశ్వ--సౌమ్య టీమ్ రెండో స్థానంలో నిలిచింది. సాంప్రదాయ ఆటలకే పరిమితమకుండా విద్యార్థుల్లో జ్ఞానవృద్ధికి దోహదపడే క్విజ్ పోటీలను నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి పోటీల ద్వారా ప్రతిభను మెరుగుపరుచుకొని భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో సఫలీకృతులై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ అనిల్, ఉపసర్పంచ్ కృష్ణమూర్తి, చాకలి రమేష్, పోతరాజు సాయిరాం, దత్తు కళ్యాణ్ గౌడ్, అక్బర్, విఠల్, ఆంజనేయులు, నాగభూషణం, సంతోష్, కాశీరాం, కర్నాకర్‌తో పాటు ఆర్గనైజర్లు ప్రేమ్ సింగ్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గాంధారి మండల యూత్ ఉపాధ్యక్షులు మేల్డే లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అలనాటి స్మృతులతో ఆత్మీయ సమ్మేళనం

- **2000-2001 లో చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక**
- **25 వసంతాల మధుర స్మృతులతో స్నేహితుల సందడి**
- **వివిధ రంగాల్లో స్థిరపడిన స్నేహానికి తగ్గని విలువ**
- **స్నేహితుల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా క్షణాల్లో సహాయం**
- **తమలో ఒకడైన సర్పంచ్ జాలసత్యం కి స్నేహితుల ఘన సన్మానం**

**భిక్కనూరు,జనవరి 16 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో 2000బి2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న అలనాటి విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఆత్మీయ సమ్మేళనం అంటే ఒకరిని ఒకరు కలుసుకునే పని కాకుండా ఒకరి బాగోగులు మరొకరు తెలుసుకొని కష్టాల్లో ఉన్న వారికి చేయి అందించడంలో ఈ బ్యాచ్ వారు ప్రత్యేకం. వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ, వారిలో ఉన్న ఏ ఒక్కరికి కష్టం వచ్చినా చూస్తూ ఊరుకోక ఈమధ్యనే పెద్ద మల్లారెడ్డి గ్రామస్తుడైన సలీంకి ఆర్థిక సహాయం అందించి, స్నేహితులంటే సంతోషంలోనే కాదు బాధల్లో సైతం మేమున్నామని చాటారు.



అదేవిధంగా ఇటీవల అయ్యవారిపల్లి నూతన సర్పంచిగా ఎన్నికైన తమ తోటి స్నేహితుడు జాల సత్యంని విద్యార్థులందరూ శాలువాతో సన్మానించి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అప్పటి అల్లరిని, ఆనందాలను మరోసారి నెమరు వేసుకొని విద్యార్థులుగా మారి తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు.

## పల్లె బొగుడ తండాలో సంక్రాంతి సందర్బంగా క్రీడా పోటీలు

**నాగిరెడ్డిపేట్,జనవరి16(ప్రజాజ్యోతి):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లె బొగుడ తండా గ్రామంలో సర్పంచ్ పార్వతి భాయి-శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామా పంచాయితీ పరిధిలో క్రీడాకారులకు క్రికెట్,వాలీబాల్,కబడ్డీ పోటీలను నిర్వహించామని,గత 3 ఏళ్లుగా సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులతో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని,ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించామని సర్పంచ్ తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో కబడ్డీలో 6 జట్లు,వాలీబాల్,క్రికెట్ లో 4జట్ల చొప్పున పాల్గొన్నాయని వారు తెలిపారు. విజేతకు నగదు బహుమతిగా అందజేశారు. కబడ్డీలో మొదటి బహుమతిగా ధనావత్ సాయి టీం రూ. 5000/-,రెండవ బహుమతిగా లకావత్ గణేష్ టీం రూ. 2100/- అలాగే వాలీబాల్ లో మొదటి బహుమతిగా భాస్కర్ టీం రూ. 3000/-, రెండవ బహుమతిగా సురేష్ టీంకి రూ. 1500/- క్రికెట్ లో మొదటి బహుమతిగా పరశురాం టీం రూ. 2100/-,రెండవ బహుమతిగా ప్రతాప్ టీం రూ. 1100/- చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## గొల్లడితండా గ్రామపంచాయతీలో పారిశుద్ధ పనులు

**గాంధారి, జనవరి 16 (ప్రజాజ్యోతి)**



గొల్లడితండా గ్రామపంచాయతీలో పారిశుద్ధ పనులు చేపట్టారు. తండాలోని డ్రైనేజీలను శుభ్రం చేసి, ఖాళీ ప్రదేశాల్లో ఉన్న చెట్ల పొదలు, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగోత్ సవిత గణేష్ నాయక్, ఉపసర్పంచ్ బస్సి భరత్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బస్సి ధన్‌రాజ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీకి సన్మానం

**నాగిరెడ్డిపేట్,జనవరి16(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డి పేట మండలంలోని మాసన్ పల్లి గ్రామంలో శుక్రవారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు విఠల్ రెడ్డి మాట్లాడుతూ మనోహర్ రెడ్డి చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు. సేవ భావంతో ,ఆధ్యాత్మిక అనేక సేవలను చేస్తున్నారన్నారు, రాబోయే రోజుల్లో ఇలాగే సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు కిషన్ రెడ్డి మహిపాల్ రెడ్డి నర్సింహారెడ్డి, సంజీవ్ రెడ్డి, జైరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి సుభాష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## దళిత విద్యావంతుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత ప్రజాప్రతినిధులకు సన్మానం



**గాంధారి, జనవరి 16 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని దళిత విద్యావంతుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ బంగారు శంకర్, చద్మల్ గ్రామ ఉపసర్పంచ్ గైని సాయిలు, గండిపేట్ గ్రామ ఉపసర్పంచ్ పెద్ద కాశీరాం, జువ్వాడి గ్రామ ఉపసర్పంచ్ సంతోష్‌తో పాటు వార్డు సభ్యులు రాములు, శివాజీని ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా సాధించిన పెద్దభూరి సత్యంను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమం దళిత విద్యావంతుల ఐక్యవేదిక నాయకులు బి. సాయిలు, మద్దెల సాయిలు, వెల్లుట్ల సాయిలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కనుమ రోజు చిన్నారుల వంటలు కనువిందు

**రామారెడ్డి జనవరి 16 (ప్రజాజ్యోతి)**



సంక్రాంతి పురస్కరించుకొని సరదాగా చిన్నారులు పతంగులు, ఆటపాటలతో అంగరంగ వైభవంగా సంతోషంగా సెలవులను కుటుంబ సభ్యుల సమేతంగా గడుపుతుంటారు. ఈ సంక్రాంతి సందర్భంగా కనుమ రోజు పురస్కరించుకొని చిన్నారులు చిన్న చిన్న బొమ్మరిల్లులు కట్టుకొని అందులో పిండి వంటలు, పరమాన్నం, ఆచర సాంప్రదాయబద్ధంగా వండి కుటుంబ సభ్యులకు తోటి చిన్న పిల్లలకి వడ్డిస్తుంటారు. ఈ సంతోషం చిన్నపిల్లలలో మర్చిపోని అనుభూతి వ్యక్తం చేయడంలో కుటుంబ సభ్యులు చిన్నపిల్లలు ఆనందాన్ని వ్యక్తం చేస్తారు.

## గాంధారిలో సంక్రాంతి పండుగ సంబరాలు



**గాంధారి, జనవరి 16 (ప్రజాజ్యోతి)**




గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని మహిళలు ఇంటింటా, గల్లీ గల్లీ రకరకాల ముగ్గులతో వాకిళ్లను అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, గిరిజన తండాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహిళలు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.

# జాతీయస్థాయి క్రీడారంగంలో మెరిసిన గౌతమి

హర్యానా రాష్ట్రం సోనీపాత్ జిల్లా లో ఇటీవల నిర్వహించిన అండర్ 16 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో ధర్పల్లి మండలం మద్దూల్ తాండకు చెందిన సభబావత్ సంతోష్ కూతురు సభావాత్ గౌతమి పాల్గొన్నారు సభావత్ గౌతమి తో పాటు తల్లిదండ్రులను ఈరోజు ధర్పల్లి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి ధర్పల్లి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ లోని నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ మద్దుల్ తండా కు చెందిన గౌతమి మంచి స్ఫూర్తితో ఇంకా మంచి స్థాయి ఎదగాలని కోరుకుంటున్నామన్నారు ఈ విజయం ఆమెకు ఒక్కరికే కాకుండా మన ఊరు మన జిల్లాకే మంచి పేరు తెచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ నాయక్, సరిచంద్, రవీందర్, అమృనాయక్, గోపాల్ నాయక్, తిరుపతి, మోహన్, రాము, మోహన్, యువకులు తదితరులు పాల్గొన్నారు



# గన్నారంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వీక్షించి, అమర జవానుకు నివాళులర్పించిన బాజిరెడ్డి జగన్



**ఇందల్వాయి, జనవరి. 15, ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గన్నారం గ్రామంలో వార్డు మెంబర్ దోమకొండ మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గారి కుమారుడు, యువజన నాయకులు టీఆర్ఎస్ మాజీ జేడీపీటీసీ శ్రీ బాజిరెడ్డి జగన్ సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలని, యువతను ఏకం చేస్తూ ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్న మహేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

అమర జవాన్ మోతీలాల్ నాయక్ వర్ధంతిలో పాల్గొన్న జగన్

మెగ్యా నాయక్ తండాకు చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్, క్రీస్తుశేషులు దేగవత్ మోతీలాల్ నాయక్ 5వ వర్ధంతి సందర్భంగా బాజిరెడ్డి జగన్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గత ఐదు సంవత్సరాల క్రితం మోతీలాల్ నాయక్ దేశ సేవలో చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.

**మలేషియాలో మృతి చెందిన రవి కుటుంబానికి పరామర్శ**

?గత 15 రోజుల క్రితం మలేషియాలో మృతి చెందిన చింతచెట్టు తండాకు చెందిన రవి భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకురావడంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గారు ప్రత్యేక చొరవ చూపారు. మలేషియా అధికారులతో మాట్లాడి, ఎటువంటి ఖర్చు లేకుండా కేవలం పది రోజుల్లోనే రవి బాడీని రప్పించినందుకు కుటుంబ సభ్యులు బాజిరెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ రవి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, మండల అధ్యక్షులు చిలివేరి దాస్, , మోహన్ నాయక్, చంద్రయాన్ పల్లి సర్పంచ్ ఆరేటి రఘు,మాజీ ఎంపీటీసీ హుస్సేన్ నాయక్, మెగ్యా నాయక్ తండా సర్పంచ్ కాత్రోత్ బంతిలాల్, ఉప సర్పంచ్ సోమ్లా నాయక్,మండల జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, పులి సాగర్, గన్నారం గ్రామ శాఖ అధ్యక్షుడు పిండి గంగాధర్, ఉప సర్పంచ్ నాగేల్లి గంగాధర్, ఆవుల శ్రీనివాస్, ఉంగరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పై గులాబీ పార్టీ గురి

**ఆర్మూర్ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్,బిఆర్ఎస్ దే ప్రజల వద్దకు వెళ్ళి ఓట్లు అడిగే అర్హత ఒక్క బిఆర్ఎస్ పార్టీకే ఉంది. జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి,**



**ఆర్మూర్,జనవరి 16(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో జనతా గ్యారెజ్ – క్రైమ్ నెం 9 కార్యక్రమంలో భాగంగా 158 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఆశన్నగారి జీవన్ రెడ్డి,ఈరోజు పరిశీలించారు. తమ 'జనతా గ్యారేజ్ణ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన ఇళ్ల పరిస్థితిని స్వయంగా చూసి, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని హంగులతో సిద్ధం చేసిన ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు.అర్హులైన పేదలకు వెంటనే వీటిని కేటాయించాలని, లేనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం పట్టణ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన, రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించి, వార్డుల వారీగా పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు ఆత్మీయుల కుటుంబాలను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.బి

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, సీనియర్ నాయకులు పోల సుధాకర్, సుంకరి రవి, మాజీ కోఆప్షన్ సభ్యులు అజీమ్, మైనారిటీ మరియు యువజన నాయకుడు పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్



**ఇందల్వాయి, జనవరి 15,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని మేఘ్యు నాయక్ తండా గ్రామానికి చెందిన అంబర్ సింగ్ గారి భార్య సునీత ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి నాయకుడు బాజిరెడ్డి జగన్, మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, కలిసి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలివేరి దాసు,ఎ.ఐ.బి.ఎస్. ఎస్ జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అంజన్న, తిరుమన్ పల్లి మాజీ ఎంపిటిసి చింతాల దాసు, మాజీ ఎంపీటీసీ హుస్సేన్ నాయక్, మాజీ ఎంపీటీసీ గణేష్ నాయక్, మేగ్య నాయక్ తాండ సర్పంచ్ బంతిలాల్, ఉప సర్పంచ్ సోమ్లా నాయక్, చంద్రయన్ పల్లి సర్పంచ్ ఆరేటి రఘు, జనరల్ సెక్రెటరీ పులి శ్రీనివాస్, పులి సాగర్, గన్నారం గ్రామ శాఖ అధ్యక్షుడు పిండి గంగాధర్, ఉప సర్పంచ్ నాగేల్లి గంగాధర్, ఆవుల శ్రీనివాస్, ఉంగరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎఫ్ జవాన్‌గా ఎంపికైన చింతకుంట రాజుకు కాంగ్రెస్ పార్టీ సన్మానం

**కమ్మర్ పల్లి జనవరి 16, ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండలానికి చెందిన చింతకుంట రాజు బీఎస్ఎఫ్ ఆర్మీ జవాన్‌గా ఉద్యోగం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకేట రవి రాజును శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత యువకులు దేశ సేవలో ముందుండటం గర్వకారణమని తెలిపారు. చింతకుంట రాజు సాధించిన ఈ విజయం మండలంలోని యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, నిమ్మ ప్రసాద్, దులూరు కిషన్, జగదీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కప్-2025 క్రీడా పోటీలు ఘనంగా నిర్వహణ

## సిరికొండలో జనవరి 17న టార్చ్ ర్యాలీ ప్రారంభం : ఎంపీడీవో కే.ఆర్. మనోహర్ రెడ్డి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 16 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కప్--2025 క్రీడా పోటీలు గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించనున్నట్లు సిరికొండ ఎంపీడీవో కే.ఆర్. మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలతో పాటు పారా గేమ్స్ కూడా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

పోటీల షెడ్యూల్ ప్రకారం టార్చ్ ర్యాలీ జనవరి 8 నుంచి 17 వరకు, గ్రామపంచాయతీ స్థాయి పోటీలు జనవరి 17 నుంచి 22 వరకు, మండల స్థాయి పోటీలు జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు, రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు జరుగుతాయని వివరించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ---సిరికొండ మండల యువత ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రభుత్వ



కార్యక్రమానికి సహకరించాలని కోరారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

అలాగే సిరికొండ మండలంలో జనవరి 17వ తేదీ ఉదయం 11 గంటలకు సిరికొండ హై స్కూల్ నుంచి టార్చ్ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. మండల కమిటీ చైర్మన్‌గా తాను ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని వర్గాల సహకారం అవసరమని పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవాలు



**మెండోరా: 16/జనవరి(ప్రజాజ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు 12 వ వార్షిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో భాగంగా 22 వ తేదీ గురువారం ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, రాత్రి స్వామి వారి ఎదురుకోలు,23 వ తేదీ శుక్రవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం,24వ తేదీ శనివారం ఉదయం సుదర్శన నరసింహ వాహనం, చక్రతీర్థం, అన్న ప్రసాద సేవ (అన్న దానం), శ్రీ పుష్పయాగం, నాగవెల్లి, ఏకాంత సేవ నిర్వహించబడును.

ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.





# సిరికొండ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షుడిగా ఆర్.సి. రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ములుగు రాజేశ్వర్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 16 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలానికి చెందిన ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధుల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాజ చందన్ రెడ్డి (ఆర్.సి. రెడ్డి), ఉపాధ్యక్షుడిగా ములుగు రాజేశ్వర్ (ఎం. ఆర్. ఆర్), క్యాషియర్‌గా సయ్యద్ ఆసిఫ్, కార్యదర్శిగా శ్రీనివాస్, సభ్యులుగా అవినాష్, మనీష్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆర్.సి. రెడ్డి మాట్లాడుతూ---తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత ఒక్కరిదే కాదని, అందరి సమిష్టి కృషితోనే ప్రెస్ క్లబ్‌ను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంలో ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రజలకు--ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి ప్రజా



సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. మండల ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, వాటిని వార్తల రూపంలో త్వరితగతిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆర్.సి. రెడ్డి, ఉపాధ్యక్షుడు ములుగు రాజేశ్వర్, క్యాషియర్ ఆసిఫ్, కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు మనీష్, అవినాష్ పాల్గొన్నారు.

# ఇనాయత్‌నగర్‌లో జక్కుల రాజ్‌కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్

**కమ్మర్ పల్లి జనవరి16,ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండలం ఇనాయత్‌నగర్ గ్రామంలో శుక్రవారం జక్కుల రాజ్‌కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ బానావత్ లలిత రాములు,ఉప సర్పంచ్ మకిలి అనిల్‌కుమార్,మాజీ సర్పంచ్ లస్కర్ కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు యువతలో శారీరక దృఢత్వం,క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.క్రీడల ద్వారా ప్రతిభను వెలికితీసి,యువతను మంచి మార్గంలో నడిపించవచ్చని అన్నారు.



# కమ్మర్‌పల్లి లో సీఎం కప్ ఏర్పాట్ల సమావేశము



**కమ్మర్ పల్లి జనవరి 16,ప్రజా జ్యోతి**

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరి షత్తు కార్యాలయంలో సీఎం కప్2025 కార్యక్రమ ఏర్పాట్లపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో చింతా రాజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.నేడు ఉదయం 11 గంటలకు కమ్మర్‌పల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నుంచి మండల స్థాయి టార్చ్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.సీఎం కప్,2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు,విద్యాసంస్థల సిబ్బంది,విద్యార్థులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యులు, కమ్మర్‌పల్లి ఏఎంసీ చైర్మన్, గ్రామ సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు, క్రీడా కమిటీ కన్వీనర్,మండల విద్యాధికారి పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.తహసీల్దార్ ప్రసాద్,ఎస్సై జి. అనిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసముందర్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమము

**కమ్మర్ పల్లి,జనవరి 16 ప్రజా జ్యోతి**





కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో శుక్రవారం సబ్ సెంటర్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని సర్పంచ్ బెజ్జారం రాకేష్ నిర్వహించారు.

గ్రామంలో నీరు నిల్వ ఉండే పాత్రలను గుర్తించి, వాటిలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకున్నారు.అలాగే వాటర్ ట్యాంకులు,ఫాస్ట్ నీరు నిల్వ అయ్యే ప్రాంతాలను శుభ్రం చేసి, నీరు నిల్వ కాకుండా తొలగించారు.దోమల పెరుగుదలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామస్తులు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ,నీరు నిల్వ కాకుండా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ ఏ ఎన్ ఎం అమృత,ఆశ వర్కర్లు, లాడే సుజాత,మేకల సంధ్య, చెంగల సత్య గంగు, పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ మెరుపు దాడి

## 7 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్ - నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

**నిజామాబాదు రూరల్: జనవరి, 16 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇంచార్జ్ శ్రీ మస్తాన్ అలీ సూచనలతో శుక్రవారం సాయంత్రం సీసీఎస్ ఎస్ఐ గోవింద్ ఆధ్వర్యంలో సిబ్బంది మెరుపు దాడి నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగస్థాన్ ఫేజ్--1లో గల సాయి రుద్వి అపార్ట్‌మెంట్‌లో అక్రమంగా పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేసి 7 మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు, నగదు రూ.22,060 స్వాధీనం చేసుకున్నారు.అనంతరం కేసు నమోదు తదుపరి చర్యల నిమిత్తం నిందితులు మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులను నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇలాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

